క్లుప్తంగా

దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషమని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అన్నారు. స్థానిక జెడ్పీ ఆవరణలోని ప్రేమాలయం వసతి గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా హాజరై పూలే, అంబేడ్కర్, జగ్జీవన్‌రాంల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన బాటలో నడుస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు పి.సంపత్ కుమార్, చైతల్య, సీ.హెచ్.వినోద్, షఫీ, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

చేతిరాత పోటీల్లో భళా


మేఘనను అభినందిస్తున్న హెచ్‌ఎం నిర్మలాదేవి

కడప ఎడ్యుకేషన్: దేశ వ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ హ్యాండ్ రైటింగ్ టెస్ట్‌లో కడప నగరంలోని తేజ స్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మేఘన విభాగం–సిలో రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచిందని ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి తెలిపారు. 12వ తేదీన రాష్ట్ర స్థాయి విజేతతోపాటు, ఇతర విభాగాల విజేతలకు బహుమతుల ప్రదానం చేసి అభినందించారు. చేతిరాత నిపుణులైన పవన్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసులు

కడప కల్చరల్: కడప నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద జనతా మెడికల్ స్టోర్స్ ఎదురుగా జమాతే ఇస్లామి హింద్ సంఘ సేవ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడుతూ వేసవిలో ఇలాంటి చలివేంద్రాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డి.రవికుమార్, జమాతే ఇస్లామీ హింద్ కడప శాఖ అధ్యక్షుడు ఎస్.ఖాదర్‌వలి, రియాజ్‌బాషా, జాకీర్‌హుస్సేన్, అబ్దుల్లా, అబ్దుల్‌రహీం, మాబాషా, మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల సందడి


విద్యార్థుల నృత్య ప్రదర్శన

కడప కల్చరల్: కడప శిల్పారామంలో ఆదివారం ఆట విడుపు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక వేదికపై చిన్నారులు తమ ఆటపాటలతో సందడి చేశారు. స్థానిక కిశోర్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు పలు జానపద, శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు. సందర్శకుల నుంచి విశేష స్పందన లభించింది.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలి


పట్టాలందుకున్న విద్యార్థులతో నితీష్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని కడప ఎంఈఓ దిద్దకుంట గంగిరెడ్డి పేర్కొన్నారు. కడప నగర శివారులోని ఫాతిమా కళాశాల వద్ద ఉన్న మోంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్స్ వార్షికోత్సవం కరస్పాండెంట్ లేవాకు నితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వైవీయూ మాజీ పాలకమండలి సభ్యుడు శ్రీహరి, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, డీసీసీ బ్యాంకు మాజీ సీఈఓ లేవాకు రఘునాథరెడ్డి, పీఆర్‌ఆర్‌ఎం ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సలోమి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువల గురించి తెలియ చేయాలన్నారు. కరస్పాండెంట్ లేవాకు నితీష్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు అర్థమయ్యేలా బోధన సాగిస్తున్నామన్నారు. విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, డిజిటల్ ప్యానెల్‌తో విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ రాజారెడ్డి, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఫోన్ చేయండి... సమస్య పరిష్కరించుకోండి

కడప కార్పొరేషన్: వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు 24 గంటలు పనిచేసేలా వారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. సమస్యలపై ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. కడప డివిజన్ పరిధిలో సబ్ స్టేషన్ల వారీగా ఆయా ప్రాంతాలవారు కింద కనబరిచిన ఫోన్ నెంబర్లకు కాల్ చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిసేవ్యా నాయక్ తెలిపారు.

టౌన్–1(డీఈ–9440811919)

కడప సౌత్: సెవెన్‌రోడ్స్, గోకుల్ లాడ్జి, నాగరాజుపేట, పాత బస్టాండ్, వన్‌టౌన్, పాత మున్సిపాలిటీ ఆఫీసు, సాయిబాబా అనాథ శరణాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, ఆర్‌అండ్‌బీ ప్రాంతాల వారు చేయాల్సిన ఫోన్ నంబర్– 9490615135.

కడప వెస్ట్: అక్కాయపల్లె, నబీకోట, ఏఎస్‌ఆర్ నగర్, ఆచారికాలనీ, ఎస్‌బీఐ కాలనీ, విజయదుర్గా కాలనీ, భవానీ నగర్, మరాఠీ వీధి, బిల్టప్, మరియాపురం ప్రాంతాల వారు ఫోన్ నంబర్– 9490615134కు చేసి సమస్యలు పరిష్కరించుకోవచ్చు.

సాయిపేట: వక్కలపేట, యానాది కాలనీ, సాయిపేట, బీఎస్‌ఎన్‌ఎల్ క్వార్టర్స్, ఎండీహెచ్, చిలకల బావి, అగాడి, శ్రీధర్ ప్లాట్స్, నకాస్, కుమ్మరికుంట, ఖలీల్ నగర్, ఆయేషా నగర్ ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9491052121.

బాలాజీ నగర్: చెమ్ముమియ్యాపేట, బాలాజీ నగర్, కాగితాల పెంట, రవీంద్రనగర్, ఐటీఐ సర్కిల్ ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9490615133.

టౌన్–2 (డీఈ–9491052975)

కడప ఈస్ట్: కొత్త కలెక్టరేట్, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆఫీసు, ఈపీఎఫ్ ఎదురుగా, ఆర్ఎస్ రోడ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, డీఈఓ ఆఫీసు, స్పిరిట్స్ కాలేజీ, రింగ్‌రోడ్, బొరుగుల ఫ్యాక్టరీ, ప్రకాష్ నగర్, ఎల్‌ఐసీ వెనుక భాగం, చంద్రమౌళీ నగర్, ఆర్టీసీ బస్టాండు, పటేల్ రోడ్, అరవిందనగర్, ఎర్రముక్కపల్లె, మారుతీనగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, రాజీవ్ పార్కు కట్ట, సంధ్యా సర్కిల్, ద్వారకా నగర్, రిమ్స్, శివానందపురం, ఫరీదా నగర్, బుద్ధ టౌన్‌షిప్, నిరంజన్ నగర్, ఎస్‌కేడీఆర్ కాలనీ ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9490615131

కడప నార్త్: దేవునికడప, అఫ్జల్‌ఖాన్ కాలనీ, గౌస్ నగర్ కుడివైపు, దేవునికడప రోడ్, నిర్మల కాన్వెంట్, గంజికుంట కాలనీ, శంకరాపురం, నమస్తే బోర్డు, స్కాట్ హాల్, భారతి బార్ వీధి, గౌస్ నగర్ ఎడమ వైపు, మాసాపేట రోడ్, మాసాపేట సర్కిల్, కాపు వీధి, ఆయేషా స్కూల్, అన్నమయ్య సర్కిల్, క్రిష్టా సర్కిల్, మాచుపల్లి బస్టాండు, శారదా నిలయం, పాత మార్కెట్, అమ్మవారి శాల, మున్సిపల్ స్టేడియం, ఆకుల వీధి, మేకల దొడ్డి, నకాష్ వీధి, బెల్లం మండీ, మస్తాన్‌వలీ వీధి ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9490615137

ఎన్‌జీవో కాలనీ: అప్సర హాల్ సర్కిల్, ఎన్‌జీవో కాలనీ, జయనగర్ కాలనీ, మారుతీనగర్, భాగ్య నగర్ కాలనీ, ఎంజే కుంట, చిన్నచౌకు, ఎస్సీ, ఎస్టీ కాలనీలు, వై జంక్షన్, చిన్నచౌకు ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9490615136.

రూరల్–1 (డీఈ–9440811924)

కడప ఈస్ట్ రూరల్స్: చలమారెడ్డిపల్లె, ఉక్కాయపల్లె, నెహ్రూనగర్, విద్యుత్‌నగర్, రామక్రిష్ణ నగర్, దేవునికడప, పాతకడప, రామాంజనేయపురం, రాజీవ్ గృహ కల్ప, తిలక్ నగర్ ప్రాంతాలు. ఫోన్ నంబర్–9491044660(ఉక్కాయపల్లె సబ్‌స్టేషన్).

రిమ్స్: ఇందిరానగర్, బలిజపల్లె, మామిళ్లపల్లె, నాగిరెడ్డిపల్లె, జమాల్‌పల్లె, అంగడివీధి, రిమ్స్, విశ్వనాథపురం ప్రాంతాలు. ఫోన్ చేయాల్సినంబర్–(టీజీపీ కాలనీ సబ్‌స్టేషన్–8330938019)

పెండ్లిమర్రి: పెండ్లిమర్రి, మిట్టమీదపల్లె, యల్లటూరు, దర్బార్‌పేట, సంగటిపల్లె, వైవీయూ, గంగనపల్లె, పగడాలపల్లె, రామరాజుపల్లె, ఏనుగువారిపల్లె ప్రాంతాలు. ఫోన్‌నంబర్–9490615146

చింతకొమ్మదిన్నె: సీకే దిన్నె, ఊటుకూరు, బుగ్గలేటిపల్లె, ఆజాద్‌నగర్, చెర్లోపల్లి, మూలవంక, కొలుములపల్లె, అప్పరాజుపల్లె, క్రిష్టాపురం, గోర్లపల్లె, రసూల్‌పల్లె ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9490615138(మూలవంక సబ్‌స్టేషన్).

రూరల్–2(డీఈ –9490618812)

చెన్నూరు: ఉప్పర పల్లె, రామనపల్లె, శివాలపల్లె, కొక్కిరాయపల్లె, చెన్నూరు, ఆలంఖాన్‌పల్లె, శాటిలైట్ సిటీ, రూకవారిపల్లె, కనపర్తి ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్–9490615141

వల్లూరు: వల్లూరు, తోళ్ల గంగన పల్లె, లేబాక, పెద్దపుత్త, దుగ్గాయపల్లె, తప్పెట్ల, పైడికాల్వ, మాచునూరు, మిట్టపల్లె, గోటూరు ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్ –7416660427

నంది మండలం: నందిమండలం, కొత్తూరు, సోగలపల్లె, తుమ్మలూరు, కారపురెడ్డిపల్లె, చీమలపెంట, ఉలవలపల్లె, బాలయ్యగారి పల్లె, తువ్వపల్లె, గొందిపల్లె ప్రాంతాలు. ఫోన్‌నెంబర్: 9490615147

ఒంటిమిట్ట(డీఈ– 9440811970)

సిద్దవటం: సిద్దవటం, పెద్దపల్లి, లింగంపల్లి ప్రాంతాలు. ఏఈ నంబర్–9440811973

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట, ఎస్‌కేఆర్ టెంపుల్, మండపంపల్లె, సాలాబాద్ ప్రాంతాలు. ఏఈ నంబర్–9440811973

సాయిరాం జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం


ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

కడప ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సాయింరాం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్(సాయిరాం జూనియర్ కళాశాల) విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో దీక్షితరెడ్డి 465, దీక్షిత 464, ఈహారికా రెడ్డి 462, నితీష్‌కుమార్‌రెడ్డి 461 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో సంగీత 429, ముజామిల్‌ఖాస్ 425, ముజైఫా అశ్రీన్ 424, సుజిత, శ్రీవిద్య 420 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సాయి శిరీష 978, రోహిణి 977, స్పందన 972, హబీనా ఫాతిమ 969, శరణ్య 968 మార్కులను సాధించగా సీనియర్ బైపీసీ విభాగంలో త్రిభువన్ 980, తనుశ్రీ 968, అబ్దుల్ రెహమాన్ 962, రఫీ ఆ తాజ్ 961, మహిమజ్యోతి 960 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్లు ఈశ్వరరెడ్డి, రాజగోపాల్‌రెడ్డిలు అభినందించారు.

భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం


సీఎస్ఐ ప్రధాన చర్చిలో మట్టలతో విశ్వాసులు


సీఎస్ఐ సెంట్రల్ చర్చిలో విశ్వాసుల ఊరేగింపు

కడప కల్చరల్: కడప నగరంలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాడు రాజుగా గుర్తించిన వారిని ఖర్జూరపు మట్టలను పరచి ప్రజలు స్వాగతం పలికేవారు. ప్రభువైన యేసుక్రీస్తు సిలువ వేయబడడానికి ఐదు రోజులకు ముందు ప్రజలు ఆయనను తమ రాజుగా గుర్తించి మట్టలతో స్వాగతం పలికారు. ఆదివారం కడప నగరంలోని చర్చిల వద్ద భక్తులు మట్టలు చేతబూని ప్రదక్షిణ చేశారు. కడప సీఎస్ఐ ప్రధాన చర్చిలో గురువుల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ విక్టర్‌బాబు మూడు రోజుల ప్రాధాన్యం, పవిత్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమాలను గుర్తు చేస్తూ గుడ్ ఫ్రైడే రానుందని సూచిస్తూ ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారం(పామ్ సండే)గా నిర్వహించుకోవడం సంప్రదాయంగా వస్తోందన్నారు. విశ్వాసులతో సామూహిక ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా విశ్వాసులంతా చిన్నా, పెద్ద సహితంగా ఈత మట్టలు చేతబూని చర్చి చుట్టూ క్రీస్తును ధ్యానిస్తూ ప్రదక్షిణ చేశారు. అనంతరం చర్చిలో ప్రార్థన, వాక్యపరిచర్య చేయించారు. త్వరలో తపస్కాలం ముగియనుందని, క్రీస్తు త్యాగాన్ని సూచించే గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండేలు రానున్నట్లు గుర్తు చేశారు.

కాంగ్రిగేషనల్ చర్చిలో

నగరంలోని కాంగ్రికేషనల్ టౌన్‌చర్చిలో మట్టల ఆదివారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పాస్టర్ ఎస్.మోహన్ బాబు మట్టల ఆదివారం సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో చర్చి చైర్మన్ యు.సంజీవ రాయుడు, ట్రెజరర్ సి.నోవా బెన్ని, సెక్రటరీ జి.విజయుడు, సంఘ పెద్దలు కేజీబీ ప్రసన్న, జి రాజ మనోహర్ బాబు, డి ఆశీర్వాదమ్మ, సుశీలమ్మ విశ్వాసులు పాల్గొన్నారు.

ఆరోగ్యమాత చర్చిలో

స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఆరోగ్యమాత పుణ్య క్షేత్రంలో మట్టల ఆదివారాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చర్చిలో ప్రార్థనల అనంతరం విశ్వాసులు మట్టలు చేతబూని ఈదుల రాజా జయహో అంటూ చర్చి ప్రధాన ద్వారం నుంచి ప్రార్థన మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. చర్చి డైరెక్టర్ ఎండీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ విశ్వాసులంతా దేవునికి అత్యంత చేరువగా ఉండాలని సూచించారు. రానున్న గురువారం కడరాత్రి భోజనం, శిష్యుల పాదాలను కడిగే సంప్రదాయం, ఆరాధన, అనంతరం శుభ శుక్రవారం, క్రీస్తు శ్రమల పాటలు, శిలువలో పలికిన ఏడు మాటలు, తదితర కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో విశ్వాసులు పాల్గొన్నారు.

క్యాథడ్రల్ చర్చిలో

స్థానిక మరియాపురంలోని క్యాథడ్రల్ చర్చిలో నూతన బిషప్ రెవరెండ్ డాక్టర్ సగినాల పాల్‌ప్రకాశ్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆయన విశ్వాసులతో ప్రార్థనలు చేయించి అందరికీ ఈత మట్టలను అందజేశారు. ఈ కార్యక్రమం ప్రత్యేకతతోపాటు గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సండేల విశేషాలను కూడా వివరించారు. అనంతరం విశ్వాసులతో కలిసి సామూహికంగా చర్చి ఆవరణలో ఈత మట్టలతో ప్రదక్షిణలు చేశారు. కృపా కాలనీలోని చర్చిలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షుడు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభువుకి మహిమ కలగాలంటూ కీర్తనలు ఆలపించారు. పి.రవితేజ, శాంతిరాజు, కిరణ్, రోజా, శిరీష, రామాంజినమ్మ, సుగుణమ్మ, రమణమ్మలు పాల్గొన్నారు.

అట్టహాసంగా హనుమాన్ భక్తుల ర్యాలీ


ఆర్టీసీ బస్టాండు రోడ్డులో బైక్ ర్యాలీ


హనుమాన్ ఫ్లెక్సీతో భక్తులు

కడప కల్చరల్: కడప నగరంలో ఆదివారం సాయంత్రం హనుమాన్ ర్యాలీ ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక మున్సిపల్ మైదానంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద తొలుత హిందూ సంఘాల ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాషాయ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జై శ్రీరామ్...జై హనుమాన్...నినాదాలతో కడప అన్నమయ్య సర్కిల్ నుంచి శంకరాపురం, అప్సర మీదుగా ఆర్టీసీ బస్టాండు, ఎర్రముక్కపల్లె, నబీకోట,మరియాపురం, బిల్టప్ సర్కిల్, ప్రధాన కూడళ్ల నుంచి పాత బస్టాండులోని గాలిదేవర ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ర్యాలీ చేరుకుంది. ర్యాలీలో పాల్గొన్న వారు అక్కడ పూజలనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో ర్యాలీ కాషాయ జెండాలతో నిండిపోయింది. ప్రతి మోటారు బైక్‌పై జై శ్రీరామ్ పతాకాలు రెపరెపలాడాయి. ప్రత్యేక వాహనంపై హనుమంతుడి ఫ్లెక్సీతో యువత నినాదాలు చేస్తూ ర్యాలీలో సాగింది. పలువురు మహిళలు బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.

ఆనాటి జ్ఞాపకాలు మధురం


సమావేశంలో మున్సిపల్ హైస్కూల్ 1990–91 బ్యాచ్ విద్యార్థులు

కడప కార్పొరేషన్: ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగినా.. చదువుకున్న చిన్న నాటి జ్ఞాపకాలు మధురమైనవని మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. 1990–91లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కడప బాకరాపేటలోని రాణాతోటలో ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎవరెవరు ఏం చేస్తున్నారు? పిల్లలు ఏం చదువుతున్నారనే కుశల ప్రశ్నలు వేసుకొని ముచ్చటించుకున్నారు. పాఠశాలలో చేసిన అల్లరి, ఉపాధ్యాయుల దండనను గుర్తుచేసుకొన్నారు. ఈ సమ్మేళనంలో రాజేంద్రరాజు(ఉదయ్), రాణాప్రతాప్, డాక్టర్ భాస్కర్, సుబ్బరాయుడు, నాగేంద్రవర్మ, ప్రవీణ్, వాసు, రవి, రాజశేఖర్, ఇరగయ్య, శుభ నరసయ్య, శ్రీనివాసులు నాయుడు, సుబ్బయ్య, ప్రసాద్, గంజికుంట ప్రభాకర్, తాజుద్దీన్, గిరి, పుష్ప కుమార్, రమేష్, రాంబాబు, అఫ్జర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం కోటను సందర్శించిన డిప్యూటీ సీఈఓ


శివలింగాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

సిద్దవటం : మట్లి రాజుల కోటను ఆదివారం విజయవాడ సెక్రటేరియేట్‌లో డిప్యూటీ సీఈఓగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కోటలోని కట్టడాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతనమైన కోటలో శిల్ప సంపద అద్భుతంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సిద్దవటం కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈయన వెంట వీఆర్‌ఓ కేశవులు, వీఆర్‌ఏ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

అంజాద్‌బాషాకు అభినందనల వెల్లువ


అంజద్‌బాషాను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాను సభ్యుడిగా నియమించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత పవర్‌అల్తాఫ్ ఆధ్వర్యంలో అంజద్‌బాషాకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, దాసరి శివప్రసాద్, జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అంజద్ బాషాకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించగా, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ.రసూల్, సుంకేసుల బాదుల్లా, అబ్దుల్ సుభాన్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో షఫీ, షంషీర్, జఫ్రుల్లా, గౌస్, అక్బర్, జహీర్, రిజ్వాన్, గయాజ్, బాబు, మియ్యా, గోరు, బసవరాజు, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామంలో కొలువైన నడివీధి గంగమ్మ జాతరను ఆదివారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి గుడిని పూలమాలలు, నిమ్మకాయలు, వేప మండలతో అలంకరించారు. అమ్మవారిని పసుపు, కుంకుమతో అలంకరణ చేశారు. స్థానిక మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు ఆలయం వద్దకు తీసుకొచ్చారు. అమ్మవారి గుడి చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. కోడిపుంజులు, మేక పోతులు బలిచ్చి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. జాతరకు వేర్వేరు ప్రాంతాల భక్తులు తరలివచ్చారు.

ఆకట్టుకున్న యువతుల డిబేట్


విజేతలతో నిర్వాహకులు

కడప కల్చరల్: నగరంలోని రాజీవ్‌మార్గ్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో యువతులకు ఆదివారం డిబేట్ నిర్వహించారు. ఆధునిక యువతకు మానవీయ విలువలా లేక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమా? అంశంపై నిర్వహించిన ఈ డిబేట్‌లో 60 మంది ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు. రెడ్డిసేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు చిన్మయ మిషన్ జిల్లా అధ్యక్షుడు స్వామి తురియానంద సరస్వతి, ప్రొఫెసర్ జి.జయచంద్రారెడ్డి, డాక్టర్ కొవ్వూరి రామసుబ్బారెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. రెండు విషయాలపై 30 బృందాలకు రెండు దశల్లో విడివిడిగా డిబేట్ నిర్వహించి అనంతరం విజేతలను ప్రకటించారు. ఎం.సుశ్రుత, షేక్ నూరుల్ హుదా బృందం ప్రథమ స్థానం, ఎస్.తేజస్విని, ఎం.గాయత్రి బృందం ద్వితీయ, ఆర్.దివ్య, ఎం.వెంకట దివ్యల బృందం తృతీయ స్థానాలు దక్కించుకోగా, కె.భానుతేజ, సి.శ్రీజ బృందం, సి.లక్ష్మీవర్షిణి, కె.అక్షఖానమ్ బృందం, ఆర్.చరిత, ఎం.చందనల బృందాలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నాయి. విజేతలకు వరుస బహుమతులుగా రూ.10వేలు, రూ.7500, రూ.5000 నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రోత్సాహకంగా రూ.2 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, పద్మప్రియ చంద్రారెడ్డి, డాక్టర్ మద్దిక సుబ్బిరెడ్డి, జి.వెంకటరెడ్డి, ఎం.ఆనంద్‌కుమార్‌రెడ్డి, ఎల్.మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న నగరం


మస్తాన్‌వలి స్ట్రీట్‌లో పేరుకుపోయిన చెత్తా చెదారం


శంకరాపురం టీటీడీ కల్యాణ మండపం వద్ద రోడ్డుపై చెత్తాచెదారం

కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అనేందుకు ఈ దృశ్యాలే ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. చెత్త పన్ను రద్దు చేసిన ప్రభుత్వం చెత్త తొలగించడంలోనూ మీనమేషాలు లెక్కిస్తోంది. నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి దుర్గంధం వస్తున్నా పట్టించుకోవడం లేదు. నగర పాలక సంస్థ అధికారులు చెత్త తీయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

– రఫీ, సాక్షి ఫొటోగ్రాఫర్

ఆలయ కమిటీకి తెలపకుండా పనులేమిటి?


మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు త్యాగరాజు

కడప కార్పొరేషన్: కడప నగరంలోని సీతారామాంజనేయ ఆలయ కమిటీకి తెలుపకుండా కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి భూమి పూజ చేయడం సరికాదని మాజీ కార్పొరేటర్ సి.త్యాగరాజు పేర్కొన్నారు. మాసాపేటలోని ఆలయం స్థలం వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సీతారామాంజనేయ ఆలయం నిర్మించేందుకు ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాల కృషితో రూ.43 లక్షలు కార్పొరేషన్ నిధులు కేటాయించిందన్నారు. ఆలయ స్థలం 0.53 సెంట్లు ఉండగా, చాలా వరకూ ఆక్రమణకు గురైందని, దీంతో పనులు వాయిదాపడ్డాయన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే వచ్చి కమిటీకి తెలుపకుండానే భూమి పూజ చేయడం దారుణమన్నారు. పార్టీలకతీతంగా నిర్మించాల్సిన గుడిపై ఎమ్మెల్యే రాజకీయం చేస్తున్నారన్నారు. ఏదైనా ఆలయానికి సాయం చేయాలంటే పత్రికా ప్రకటన ద్వారా తెలపాలి గానీ, ఇలా వర్గాల మధ్య, పార్టీల మధ్య వైషమ్యాలు సృష్టించడం ఎమ్మెల్యేకు భావ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పులి సునీల్ కుమార్, సీహెచ్ వినోద్, వెంకటేశ్వర్లు, కిరణ్, షఫీ, దాసరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రభంజనం


ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

కడప ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శ్రావణి 464, నిహారి 461, లక్ష్మీనరసింహ, శిరీషలు 460 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కీర్తి 432 మార్కులను సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నరసింహసాయి 987, వెంకట దీప్తి 985, దీపక్ 983 మార్కులు సాధించగా, సీనియర్ బైపీసీలో సారా మాయోనా 968, సాయిస్నేహ 966, గ్లోరీ 964 మార్కులను సాధించారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.